# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం | 29 మార్చి 2025 | పేజీలు 8


## బ్యాంకాక్‌లో భూకంపం.. తృటిలో తప్పించుకున్న రామగుండం ఎమ్మెల్యే ఫ్యామిలీ



**హైదరాబాద్ పెన్ పవర్:**మయన్మార్ భూకంపం ప్రపంచంలో ఒక్కసారి గా అలజడి సృష్టించింది. ముఖ్యంగా ఆసియా దేశాలను ఆందోళనకు గురి చేసింది. శుక్రవారం (మార్చి 28) వరుస భూకంపాలు మయన్మార్ ను నేలమట్టం చేశాయి. భవనాలు, బ్రిడ్జిలు కూలిపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ భారీ భూకంపాలు మయన్మార్ పొరుగున ఉన్న థాయ్ లాండ్ ను కూడా తాకాయి. దీంతో థాయ్ లాండ్ లో కూడా భవనాలు కంపించి ప్రాణ ఆస్తి నష్టాలు వాటిల్లాయి.థాయ్ లాండ్ లో భూకంపం

-3 లో

- కుత్బుల్లాపూర్ గాజులరామారం ప్రభుత్వ భూములను "హైడ్రా" బృందం పరిశీలన..
- సర్వే నెం.11, 12, 13, 127 ప్రభుత్వ భూముల ఆక్రమణపై జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు..
- నాలుగు ప్రభుత్వ సర్వే నెంబర్‌లలో రూ.150 కోట్లు విలువైన స్థలం కబ్జా..?
- నాడు పలుకుబడితో హవా కొనసాగించారు.. నాలుగు సర్వే నెంబర్‌లు కబ్జా చేశారు..
- కబ్జాదారులకు వకల్తా పుచ్చుకునేందుకు బంధు,మిత్రులు చేరుకున్నట్లు సమాచారం..
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్.. తోకముడిచిన బంధు,మిత్రులు..?

తత్వగ్లోబల్ స్కూల్, కేవిఎస్ ఫంక్షన్ హాల్ ఆక్రమణలో ప్రభుత్వ భూమి..



# గాజులరామారంలో... హైడ్రా కమిషనర్ పర్యటన

-2లో



## తత్వగ్లోబల్ స్కూల్, కేవిఎస్ ఫంక్షన్ హాల్‌పై నివేదికకై రెవెన్యూ అధికారులకు ఆదేశం..

## కీలక రంగాలపై రాష్ట్ర బడ్జెట్‌లో నిర్లక్ష్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో పలు కీలక రంగాలపై నిర్లక్ష్యం వహించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలకు పద్దులో కేంద్ర ప్రభుత్వ సగటు కేటాయింపులు, రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులను పోల్చుతూ గణాంకాలను వివరించారు. వేర్వేరు ప్రభుత్వాలు

-3 లో

## ఏఐసీసీ సమావేశాల ఎజెండాపై చర్చల్లో భట్టి



**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌లో వచ్చే నెల 8, 9 తేదీల్లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం శుక్రవారం సాయంత్రం దిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన డ్రాఫ్టింగ్ కమిటీ సమావేశానికి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఏఐసీసీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, విధానాలు, రాజకీయ నిర్ణయాలపై ముసాయిదా ఎజెండాను రూపొందించడానికి డ్రాఫ్టింగ్ కమిటీ ఏర్పాటైంది. పార్టీలో చేయాల్సిన సంస్థాగత మార్పులు, రాబోయే ఎన్నికల వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

- కుత్బుల్లాపూర్ గాజులరామారం ప్రభుత్వ భూములను "హైడ్రా" బృందం పరిశీలన..
- సర్వే నెం.11, 12, 13, 127 ప్రభుత్వ భూముల ఆక్రమణపై జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు..
- నాలుగు ప్రభుత్వ సర్వే నెంబర్‌లలో రూ.150 కోట్లు విలువైన స్థలం కబ్జా..?
- నాడు పలుకుబడితో హవా కొనసాగించారు.. నాలుగు సర్వే నెంబర్‌లు కబ్జా చేశారు..
- కబ్జాదారులకు వకల్తా పుచ్చుకునేందుకు బంధు,మిత్రులు చేరుకున్నట్లు సమాచారం..
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్.. తోకముడిచిన బంధు,మిత్రులు..?

తత్వగ్లోబల్ స్కూల్, కేవిఎస్ ఫంక్షన్ హాల్ ఆక్రమణలో ప్రభుత్వ భూమి..




# గాజులరామారంలో...

# హైడ్రా కమిషనర్ పర్యటన



## తత్వగ్లోబల్ స్కూల్, కేవిఎస్ ఫంక్షన్ హాల్‌పై నివేదికకై రెవెన్యూ అధికారులకు ఆదేశం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 28:** గాజులరామారం ప్రభుత్వ భూములను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించి పర్యటించారు.. నాలుగు ప్రభుత్వ సర్వే నెంబర్‌లు కబ్జాకు గురైనట్లు గుర్తించిన హైడ్రా కమిషనర్ నివేదిక అందజేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.. వివరాల్లోకి వెళ్ళితే..! మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నెంబర్ 11, 12, 13, అండ్ 127 లోని రూ.150 కోట్లు విలువైన ప్రభుత్వ భూముల కబ్జాలపై మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం సాయంత్రం సందర్శించారు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ బృందం, తత్వ స్కూల్, కేవిఎస్ ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నట్లు..! విషయం తెలుసుకున్న కబ్జాదారుల బంధు మిత్రులు, నేతలు, అక్కడికి చేరుకుని, కబ్జా కాదని సమర్థించేందుకు యత్నించగా..! వెంటనే హైడ్రా కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేయగా, తోక ముడిచినట్లు సమాచారం.. గాజులరామారం సర్వే నెంబర్ 11, 12, 13, 127 ప్రభుత్వ భూముల ఆక్రమణపై తత్వ గ్లోబల్ స్కూల్, కేవిఎస్ ఫంక్షన్ హాల్‌పై రిపోర్ట్ అందజేయాలని కుత్బుల్లాపూర్ మండల అధికారులను ఆదేశించారు.. నివేదిక అందిన వెంటనే హైడ్రా చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు..ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డిటి మల్లికార్జునరావు, హైడ్రా సీఐ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు..



AT GAJULLARAMRAM VILLAGE ,QUTHBULLAPUR TAHSIL, M.M. DISTRICT

FILE NO B/1061/2019

NORTH

SCALE: 16"=ONE MILE

INDEX


| SY NO | PLOT NO | TOTAL AREA | MARK | SY NO | PLOT NO | AFFECTED GOVT LAND | MARK |
|---|---|---|---|---|---|---|---|
| 14 | 381 | 393 sq yard | | 13 | 381 | 20 sq yard | |
| | 382 | 479sq yard | | | 382 | 40sq yard | |
| | 383 | 484 sq yard | | | 383 | 40 sq yard | |
| | 388 | 448 sq yard | | | 388 | 40 sq yard | |
| | 385 | 470 sq yard | | | 385 | 40sq yard | |
| | 403 | 414 sq yard | | | 403 | 40 sq yard | |

TAHSIL SURVEYOR QUTHBULLAPUR

TAHSILDAR QUTHBULLAPUR MANDAL

2019లో సర్వే నెంబర్ 14 తో, సర్వే నెం.13 ప్రభుత్వ భూమి కబ్జా జరిగినట్టు రెవెన్యూ సర్వే నివేదిక..

హైడ్రా కమిషనర్ సందర్శించిన ఆ నాలుగు ప్రభుత్వ సర్వే నెంబర్‌లు.. ధరణీ మ్యాప్..




## రెవెన్యూ నిర్లక్ష్యం.. రూ.150 కోట్లు విలువైన ప్రభుత్వ భూమి కబ్జా..?

కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు అప్పుడు, ఇప్పుడు ఎప్పుడైనా కబ్జాదారుల కోసమే విధులు నిర్వర్తిస్తున్నట్లు, హైడ్రా కమిషనర్ రాకతో తేటతెల్లం అయింది..

గాజులరామారం ప్రభుత్వ భూముల పట్ల కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం అంతా ఇంతా కాదు.. సంబంధిత అధికారులను సస్పెండ్ చేసినా తక్కువే అవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ధరణీ మ్యాప్‌లో ఒకేచోట ఉన్న ఈ నాలుగు ప్రభుత్వ సర్వే నెంబర్‌లు అటు తత్వగ్లోబల్ స్కూల్, ఇటు కేవిఎస్ ఫంక్షన్ హాల్, కబ్జాలో ఉండగా..! సర్వే నెంబర్ 14 పేరిట సర్వే నెం.13 ప్రభుత్వ భూమిని వెంచర్ నిర్వహకులు సైతం కబ్జాలకు పాల్పడినట్లు 2019 నాటి రెవెన్యూ సర్వే నివేదిక చెబుతోంది..



నాలుగు ప్రభుత్వ సర్వే నెంబర్ల కబ్జాలపై హైడ్రా కమిషనర్ పరిశీలన..

గ్రామస్థుల ప్రజావాణి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా కమిషనర్.. కబ్జాదారులను కూకటి వేరుతో సహా తవ్వే పనిలో పడ్డట్టు సమాచారం.. గతంలో ఇదే సర్వే నెంబర్ 11, 12, 13, 127 ప్రభుత్వ భూమి కబ్జాపై ప్రశ్నించిన వారికి దాటవేసే ధోరణితో సమాధానం ఇచ్చిన రెవెన్యూ అధికారుల గొంతులో ఎలక్కాయ పడినట్టైంది.. కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులను కబ్జాలపై ప్రశ్నిస్తే, పలానా కబ్జా తమ హయాంలో జరగలేదని, అంతకు ముందున్న అధికారుల పిరియేడ్‌లో జరిగిందని, కుంటి సాకులు చెప్పే రెవెన్యూ అధికారులు, హైడ్రాకు ఏ విధంగా నివేదిక సమర్పించబోతున్నారో వేచి చూద్దాం..

# సెకన్లలో ఖాతాలో సొమ్ము మాయం.. ఈ కొత్త P2P స్కామ్స్ గురించి తెలుసా..?




ఒకప్పుడు దొంగలు డబ్బు దోచుకెళ్లాలంటే ఊళ్లమీద పడేవారు. కానీ నయా టెక్నాలజీ యుగంలో వారు వేల మైళ్ల దూరం నుంచి ప్రజల బ్యాంక్ ఖాతాల్లో నుంచి డబ్బు కొల్లగొడుతున్నారు. సైబర్ నేరగాళ్లు దీనికోసం రోజురోజుకూ కొత్త ఆలోచనలతో ముందుకొస్తున్నారు. అయితే వీటి నుంచి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేసిన జరుగుతున్న మోసాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో జీవితకాలం కష్టపడి సంపాదించిన డబ్బును ప్రజలు సెకన్లలోనే పోగొట్టుకుంటున్నారు. ప్రస్తుతం మనం పీర్ టూ పీర్ మోసాల గురించి తెలుసుకుందాం. అనిన్ద్యా అనే యువతి తన ఫోన్ రింగ్ కావటంతో ఎత్తింది. అయితే అవతలి వ్యక్తి తాను అనిన్ద్యా తండ్రి స్నేహితుడిగా పరిచయం చేసుకున్నాడు. ఆ పేరుతో తన తండ్రికి ఫ్రెండ్ ఉన్నాడని తెలిసిన ఆమె మాట్లాడటం కొనసాగించింది. దీంతో నిందితుడు తనకు కొంత ఆర్థిక పరమైన అత్యవసర పరిస్థితి ఏర్పడిందని.. అనిన్ద్యా తండ్రికి కాల్ చేస్తే ఫోన్ ఎత్తలేదని చెప్పుకొచ్చాడు. పరిస్థితి అర్థం చేసుకున్న అనిన్ద్యా దీనిని నిర్థారించుకోవటానికి తండ్రి పక్కన లేకపోవటంతో నమ్మకంగా మాట్లాడిన నిందితుడికి రూ.25 వేలు ట్రాన్స్ఫర్ చేసేసింది. తద్వారా తాను మోసపోయినట్లు సదరు యువతి గ్రహించింది. అయితే అప్పటికే తన డబ్బును ఆమె కోల్పోవాల్సి వచ్చింది.

ఇక రెండో కేసులో ఒక వ్యక్తికి బ్యాంక్ అధికారి రూపంలో కాల్ వచ్చింది. అతడు బ్యాంక్ ఖాతా కలిగి ఉన్న పేరు చెబుతూ అకౌంట్ కేవైసీ ప్రక్రియ పెండింగ్ ఉందని, దీనిని పూర్తి చేయటానికి ఒక లింక్ పంపుతున్నట్లు వెల్లడించాడు. అయితే లింక్ క్లిక్ చేయగానే యూపీఐ చెల్లింపులకు అది రీరూట్ అయ్యింది. యూపీఐ పిన్ ఎంటర్ చేయాలని దాని వల్ల ఎలాంటి డబ్బు డిడక్ట్ కాదని ఫోన్ కాల్ లో ఉన్న వ్యక్తి చెప్పటంతో పిన్ ఎంటర్ చేశాడు. అంతే సెకన్లలో సైబర్ నేరగాళ్ల ఖాతాకు డబ్బు వెళ్లిపోయింది. ఇక మరికొన్నింటిలో నిందితులు తప్పుగా మన బ్యాంక్ ఖాతాకు డబ్బులు పంపినట్లు పేర్కొంటూ దానికి సంబంధించిన ఒక ఫేక్ స్కీన్ షాట్ చూపి తమ డబ్బును వెనక్కి కోరుతున్నట్లు మోసాలకు పాల్పడుతున్నట్లు ఇటీవల బయటపడింది. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అనేక కొత్త యూపీఐ ఆధారిత చెల్లింపు మోసాలకు పాల్పడటం ఆందోళనలు కలిగిస్తోంది.

**మోసాల నుంచి తప్పించుకోవటానికి చిట్కాలు..**

ముందుగా తెలియని వ్యక్తుల నుంచి కాల్స్ వచ్చినప్పుడు వారికి డబ్బు పంపకండి. ఓటీపీ, సీవీవీ వంటి వివరాలు ఇవ్వకండి.

మీరు కాల్ మాట్లాడుతున్నప్పుడు వేరే నంబర్ నుంచి వచ్చే కాల్స్ కాన్ఫరెన్స్ ద్వారా మెర్జ్ చేయకండి.

కొత్త నంబర్ నుంచి కాల్ వచ్చినప్పుడు మీ స్నేహితుడికి ఫ్రెండ్ అంటే వెంటనే మీ స్నేహితుడిని క్రాస్ వెరిఫై చేయండి.

ఫేక్ సోషల్ మీడియా ఖాతా నుంచి డబ్బు అవసరమని మీ స్నేహితుడిగా మెసేజ్ చేసినప్పుడు వెంటనే వారికి కాల్ చేసి మాట్లాడండి.

బ్యాంక్ అధికారులం అంటూ ఎవరైనా కాల్ చేస్తే బ్యాంకుకు నేరుగా వెళ్లి పని పూర్తి చేసుకుంటానని చెప్పి కచ్ చేయండి.

ఏదైనా అనుమానం వస్తే ముందుగానే మీ బ్యాంక్ ఖాతాలు, డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులను ఫ్రీజ్ చేసుకోవటం సేఫ్.

వాట్సాప్ కాల్ ద్వారా డిజిటల్ అరెస్ట్, యూపీఐ లేదా బ్యాంక్ యాప్స్ ఓపెన్ చేయమని అడిగితే ఆ కాల్ కట్ చేసి వెంటనే వారి వివరాలు పోలీసులకు అందించండి. –

–ఎల్లప్పుడూ కేవైసీ వంటి ప్రక్రియలను నేరుగా బ్యాంకుకు వెళ్లి పూర్తి చేయండి.

## మార్నింగ్ వాక్ కంటే..ఇది చాలా బెటర్:రోజూ తిన్న తర్వాత10 నిమిషాల వాకింగ్..రెట్టింపు ప్రయోజనాలు

ఆరోగ్యంపై అవగాహన ప్రతి ఒక్కరూ వాకింగ్ చేస్తుంటారు. గంటల తరబడి మార్నింగ్ సమయాల్లో,ఈవినింగ్ టైం వాకింగ్ చేస్తుంటారు. ఇలా గంటల తరబడి వాకింగ్ మంచిదేనా..దీనికంటే ఏదైనా బెటర్ ఆప్షన్ ఉందా? అంటే ఉందనే అంటున్నారు డాక్టర్లు. కొన్ని ప్రత్యేక సమయాల్లో వాకింగ్ చేస్తే ఆరోగ్యానికి ఆరోగ్యం..యాక్టివ్ గా ఉంటారని అంటున్నారు. మార్నింగ్ వాక్ కంటే రోజూ ఈ ప్రత్యేక సమయాల్లో 10 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే బెస్ట్ అంటున్నారు. ఆ గోల్డెన్ వాకింగ్ సమయం ఏంటో దానివల్ల కలిగే లాభాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

మనం రోజూ మార్నింగ్ వాక్ చేస్తుంటాం. అడుగులు లెక్కలు వేసుకుంటూ కొందరు వాక్ చేస్తే.. ఇంకొందరు ఎన్ని కిలోమీటర్లు నడిచాం అని కౌంట్ చేస్తుంటారు. చెమటోస్తుంటారు. అలసిపోతుంటారు. ఇంకా కొందరు వాకింగ్ లో కాళ్లనొప్పులు వంటి కొన్ని ఇబ్బందులు పడుతుంటారు. అయితే మార్నింగ్ వాక్ కంటే మరో ఉత్తమ మార్గం ఏదైనా ఉందా.. ? అంటే అవుననే అంటున్నారు న్యూట్రిషనిస్టులు.




రోజూ మార్నింగ్ వాక్ కంటే మనం ఎప్పుడు భోజనం చేస్తే అప్పుడు పది నిమిషాలు నడిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయంటున్నారు న్యూట్రిషనిస్టులు. డాక్టర్ రిద్ధీ పటేల్ అనే న్యూట్రిషనిస్టు ఇన్ స్టాగ్రామ్ లో వాకింగ్?పై ఓ పోస్ట్ చేశారు. మార్నింగ్ వాక్ కంటే తిన్న తర్వాత (ఉదయం, మధ్యాహ్నం, రాత్రి) పది నిమిషాలు నడిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు అంటున్నారు. రోజులో 30 నిమిషాల వాకింగ్ గురించి చెబుతూ.. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేస్తే.. డైలీ మార్నింగ్ వాక్ కంటే రెండు రెట్ల ఆరోగ్య ప్రయోజనాలున్నాయన్నారు. ఈ పదినిమిషాల వాకింగ్ ఒక్క డైజేషన్ పెంచడమే కాదు.. భోజనం తర్వాత చక్కెర స్థాయిలను నియంత్రిస్తుందంటున్నారు. కాబట్టి మీరు డయాబెట్ అయితే ఇది మీరు తప్పకుండా చేయాల్సిన నియమం అంటున్నారు. రోజులో మూడు సార్లు భోజనం తర్వాత పది నిమిషాలు నడవాలి..ఒకే సారి పదివేల అడుగుల నడక కంటే ఇది చాలా ఉత్తమమైనది అని చెబుతున్నారు. మీరు అనుకున్న రోజువారీ అడుగుల లక్ష్యాన్ని సాధించినట్టుంది.. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవచ్చు.

భోజనం తర్వాత నడక వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయంటున్నారు. ఈ 10 నిమిషాల నడకతో మరో మంచి ఆరోగ్య ప్రయోజనం.. బరువుతగ్గడం.. మీరు బరువు తగ్గాలని అనుకుంటే ఇది ఉత్తమమైన విధానం. భోజనం తర్వాత వాకింగ్ తో చాలా ప్రయోజనాలున్నాయి. బాడీ మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది..బాడీలో ఉన్న కొవ్వును కరగదీస్తుంది. క్రమం తప్పకుండా భోజనం తర్వాత వాకింగ్ .. అదనంగా ఉన్న కొవ్వును కరిగిస్తుంది.. బరువును కంట్రోల్ లో ఉంచుతుంది. సో..ఇంకెందుకు ఆలస్యం..మొదలు పెట్టండి.

## బ్యాంకాక్‌లో భూకంపం.. తృటిలో తప్పించుకున్న రామగుండం ఎమ్మెల్యే ఫ్యామిలీ

- మొదటి పేజి తరువాయి

సంభవించడంతో రామగుండం ప్రజలు ఆందోళనకు గురయ్యారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కుంటుంబం ఇటీవలే థాయిలాండ్ పర్యటనకు వెళ్లటమే అందుకు కారణం. ఎమ్మెల్యే భార్య, ముగ్గురు పిల్లలు పర్యటనలో ఉండటం స్థానికంగా ఆందోళన కలిగించింది. అయితే ఈ ప్రమాదంపై సమాచారం అందించారు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు. ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారని, అందరూ సేఫ్ గా ఉన్నారని ఎమ్మెల్యే ప్రకటించారు. విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన ఆయన ఎయిర్ పోర్ట్ కు పయనమయ్యారు. ఫ్యామిలీని కలిసేందుకు థాయ్ లాండ్ కు వెళ్లనున్నారు.

## కీలక రంగాలపై రాష్ట్ర బడ్జెట్‌లో నిర్లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

ఒకే తరహా నిర్లక్ష్యం ప్రదర్శించాయంటూ కాంగ్రెస్, భారాసల తీరును ఖండించారు. "కాంగ్రెస్, భారాస పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయి. వెన్నెముక లాంటి సంక్షేమ రంగాన్ని గాలికి వదిలేశాయి. కాంగ్రెస్ సర్కారు విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలకు కేటాయింపులను సరిగా చేయలేదు. రాష్ట్రంలోని వేలాది పాఠశాలలకు సరైన భవనాలు, వసతులు లేవు. వైద్య రంగానికి 4.8 శాతం మాత్రమే కేటాయించారు. దీంతో ప్రజలకు కనీస ఔషధాలు అందని పరిస్థితి తలెత్తుతుంది. గ్రామీణాభివృద్ధికి కేటాయింపులు 4.1 శాతం మాత్రమే. గత సంవత్సరంతో పోలిస్తే వ్యవసాయ, అనుబంధ రంగాలకు నిధులను 48 శాతం తగ్గించి భారీగా కోత విధించారు. ఇక 2023–24లో బడ్జెట్ అంచనాలు రూ. 2.23 లక్షల కోట్లు కాగా.. సవరించిన అంచనాలు రూ.1.69 లక్షల కోట్లు మాత్రమే. అంటే 19 శాతానికి పైగా కోత పెట్టారు. ప్రభుత్వం తన ప్రాధాన్యాలను మార్చుకొని కీలక రంగాలకు నిధులను పెంచాలి" అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## భర్త వర్ధంతి సభలో భావోద్వేగాలకు గురైన మంత్రి సీతక్క



తెలంగాణ పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తన జీవితంలోని కష్టాలను, ప్రజలకు సేవ చేయాలనే తన సంకల్పాన్ని గుర్తు చేసుకున్నారు. తన భర్త కుంజ రాము వర్ధంతి సభలో ప్రసంగిస్తూ, సీతక్క ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. భర్త స్మృతులతో కదిలిపోయారు. కన్నీటిపర్యంతమైన ఆమెను విమలక్క ఓదార్చారు.ఒకప్పుడు ఉద్యమంలో పనిచేస్తున్న సమయంలో ఎన్‌కౌంటర్ నుంచి తృటిలో తప్పించుకున్నానని, అది తనకు పునర్జన్మ అని మంత్రి సీతక్క అన్నారు. ఈ జన్మలో పేదలు, ఆదివాసీలు, అట్టడుగు వర్గాల హక్కుల కోసం తన చివరి శ్వాస వరకు పోరాడతానని ఆమె పేర్కొన్నారు.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మోకాళ్లపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో, సీతక్క తన కుమారుడు సూర్య, కోడలు కుసుమాంజలితో కలిసి భర్త కుంజ రాము స్తూపం వద్ద నివాళులర్పించారు. రాము 17 ఏళ్ల వయసులోనే ఉద్యమంలో చేరి ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారని, ఆయన ఎల్లప్పుడూ అట్టడుగు వర్గాల అభివృద్ధికి పాటుపడ్డారని ఆమె గుర్తు చేసుకున్నారు. రాము నేర్పిన విలువలు, నైతికతతోనే తాను ప్రజల కోసం పనిచేస్తున్నానని సీతక్క అన్నారు.

## గండి క్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామి హుండీ లెక్కింపు



**బద్వేలు పెన్ పవర్:**రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారి హుండీల లెక్కింపు (పరకామణి) కార్యక్రమం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి హుండీలు లెక్కించగా రూ. 9,07,554.00 రూపాయలు నగదు, 5.గ్రాముల బంగారు, 3.20 గ్రాములు వెండి వస్తువులు, అన్నదానం హుండీ ద్వారా రూ.14,407 భక్తులు సమర్పించారని తెలిపారు. అధికారులు, దేవస్థానం ఉద్యోగులందరు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకామణి నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ భారతి,ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, ఆలయ దేవస్థాన మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ఆలయ పాలక మండలి సభ్యుడు వెంకట రామిరెడ్డి, చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ మేనేజర్ భానుచంద్ర, ట్రిపుల్ ఐటీ విద్యార్థులు, ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా ను కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**ఢిల్లీ : పెన్ పవర్:**విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాను శుక్రవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రసాదం అందజేశారు. ఇటీవల ఏర్పాటు చేసిన కమిటీ ఆన్ అబ్సెన్స్ ఆఫ్ మెంబర్ ఫ్రమ్ ది సిట్టింగ్ ఆఫ్ ది హౌస్ లో సభ్యుడిగా తనని నియమించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ధన్యవాదములు తెలిపారు.

## స్కూలు ముందు తల్లిదండ్రుల ఆందోళన

**కొమురం భీం జిల్లా: పెన్ పవర్:**కాగజ్నగర్ పట్టణంలోని సేయింట్ క్లారెట్ స్కూల్ లో ఫీజుల విషయంలో పేరెంట్స్ ప్రిన్సిపాల్ కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఫీజులు చెల్లించని పిల్లలను ప్రిన్సిపాల్ బయటే నిలుచోబెట్టడంతో శుక్రవారం స్కూల్ వద్ద పేరెంట్స్ ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. గుడి ముందు అడుక్కునైనా ఫీజులు చెల్లించాలని ప్రిన్సిపాల్ అన్నాడని, ఫీజులు కట్ట లేనప్పుడు ప్రభుత్వ పాఠశాలలో వేయాలని అన్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాష్ రూమ్స్ సరిగ్గా లేవని పలుమార్లు ప్రిన్సిపాల్ కు తెలిపినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా

# నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూగా టిడిపి సభ్యత్వం పొందాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ విరివిగా టిడిపి సభ్యత్వ నమోదు పొందాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి సభ్యత్వం పొందిన సభ్యులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి,గాలివీడు,లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలోని ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు పొందాలన్నారు.రాయచోటి నియోజకవర్గంలో ఇప్పటికే 65 వేల మంది పైచిలుకు సభ్యులు టిడిపి సభ్యత్వం పొందడం జరిగిందన్నారు.సభ్యత్వం పొందిన వారందరికీ ఇంటింటికి వెళ్లి వారికి కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా తీసుకొని ఎప్పుడు ఎక్కడ లేని విధంగా సభ్యత్వాలు చేయించి కార్యకర్తల యొక్క భవిష్యత్తుకు పునాదులు వేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించి ఏ ప్రాంతీయ పార్టీకి దక్కని గౌరవం టిడిపికి దక్కిందన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని రాష్ట్రంలోని యువతీ, యువకులు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు పొంది మరింత లబ్ది పొందాలన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలన్నారు.

టిడిపి సభ్యత్వం పొందడం వల్ల వచ్చే ఉపయోగాలు

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పొందడం వల్ల 5 లక్షల వరకు ప్రమాద బీమా×.కార్యకర్తల కుటుంబాలలోని విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. కార్యకర్త లేదా వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైతే అటువంటి వారి చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుంది.ఇంకా మరెన్నో ఉపయోగాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తప్పకుండా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందాలని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మైనర్లకు శిక్షణనిస్తున్న మావోయిస్టులు

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఆపరేషన్ కగార్ తో కుదేలవుతున్న మావోయిస్టు పార్టీ ఇప్పుడు మైనర్ లను రిక్రూట్మెంట్ చేసుకొని వారికి శిక్షణ ఇస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నేడుతున్నారని చతిస్-ఘడ్ పోలీసులు వెల్లడించారు.

తాజాగా రెండు రోజుల క్రితం జరిగిన ఎన్కౌంటర్లో మరణించిన మావోయిస్టు నేత వరంగల్ కు చెందిన సుధాకర్ అలియాస్ సారయ్య వద్ద లభ్యమైన 4 పేజీల తెలుగు లేఖలో ఈ విషయం వెల్లడైందని పోలీసులు వివరించారు.

మాడ్ డివిజన్ లోని ఇంద్రావతి మరో ప్రాంతం నుంచి 25 మందిని ఇంకోచోట నుంచి 130 మందిని రిక్రూట్మెంట్ చేశాం. జనతన సర్కార్ గ్రామ కమిటీలు స్కూటినీ చేశాకే వారిని నియమించుకున్నాం,కొత్తగా నియమితులైన వారిలో 12-13 ఏళ్ల వారు 65 మంది, 14-17 ఏళ్ల వయసులో ఉన్నవారు 40 మంది ఉన్నారు. మిగతా 50 మంది వయసు 18-22 మధ్యలో ఉంది. వీరందరికీ ఐదు నెలలుపాటు శిక్షణనిచ్చామని లేఖలో సారాంశం. సారయ్య ఆ లేఖను కేంద్ర కమిటీకి రాసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.అయితే ఈ లేఖ ఎప్పుడు రాశారనేదానిపై స్పష్టత లేదని తెలుస్తోంది. గతంలో కూడా బాలలను మావోయిస్టు పార్టీలో చేర్చుకొని శిక్షణతో పాటు వారికి ఆయుధాలను అందజేసి కరుడుగట్టిన మావోయిస్టులుగా తయారు చేశారని,వారిద్వారా మావోయిస్టు ప్రజా ఉద్యమం పేరుతో అజ్ఞాత దళాలను నెలకొల్పి వారిని పావుల్లా వాడుకొని వదిలేస్తున్నారని,విషయాన్ని ప్రజలు గమనించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# అడ్లూరి కి మంత్రి పదవి ఇవ్వాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి
### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభారాణి

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి లు కోరారు. రెండు దశబ్దలుగా ధర్మపురి నియోజకవర్గం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నే కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు లక్ష్మణ్ కుమార్ పాటుపడుతున్నారని తెలిపారు.శుక్రవారం శోభారాణి, కిషన్ రెడ్డిలు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సిల్లో అతిపెద్ద జనాభా కలిగిన సామాజిక వర్గానికి చెందిన “అడ్లూరి”కి కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ లో బెర్త్ కల్పించాలన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేసిన అనుభవం లక్ష్మణ్ కుమార్ కు ఉందని తెలిపారు.ఎన్నో పోరాటాలు చేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ధర్మపురి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో 2023 ఎన్నికల్లో లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొంది నిత్యం ప్రజల్లో ఉంటూ,అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ కష్టించి పని చేస్తున్న నాయకునికి మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని కాంగ్రెస్ అధిష్టానం, సీఎంకు శోభారాణి, కిషన్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు.

# ఆళ్లపల్లి ఎస్సై దాష్టికం

**భద్రాద్రి కొత్తగూడెం: పెన్ పవర్:**తన భర్త ఖలీద్ పాషాను ఆళ్లపల్లి ఎస్సై రితీష్ అకారణంగా కొట్టి చిత్రహింసలకు గురి చేసాడని ఆరోపిస్తూ పాషా భార్య ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఎస్పీ ఆదేశాలతో ఎస్సై రితీష్ పై డీఎస్పీ చంద్రబాను విచారణ చేపట్టారు. తనను అకారణంగా కొట్టి చిత్రహింసలు గురిచేసిన ఎస్సై రితీష్ ను సస్పెండ్ చేయాలని బాధితుడు ఖలీద్ పాషా డిమాండ్ చేసాడు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, లచ్చగూడెం గ్రామానికి చెందిన ఖలీద్ పాషా ఈనెల 23వ తేదీన ఆళ్లపల్లి మండలం, మర్కోడు లో తన బంధువుల ఇంట్లో ఇఫ్తారు విందుకు భార్య పిల్లలు , స్నేహితుడితో కలిసి కారులో తిరిగి వస్తుండగా ఆళ్లపల్లి పిఎస్ వద్ద ఎస్సై రితీష్ ఖలీద్ పాషా కారును ఆపి చేయి చేసుకున్నాడు. ఎస్సై రితీష్ ఆళ్లపల్లి పిఎస్ వద్దావాహన తనిఖీలు చేస్తుండగా , మర్కోడు నుండి కారులో వస్తున్న ఖలీద్ పాషా కారుని ఎస్సై ఆపమనడంతో . ఖలీద్ పాషా తన కారును ముందుకు తీసుకెళ్లి ఆపి ఎస్సై రితీష్ ను కలిశాడు. ఆపమన్నప్పుడు ఆపకుండా ముందుకెళ్లి పోయావేంటని కోపోద్రిక్తుడై ఎస్ఐ రితీష్ తనను కొట్టి చిత్రహింసలకు గురి చేశాడని, అడ్డు వచ్చిన తన తల్లిని, భార్యను నెట్టివేసి దుర్భాషలాడాడని ఖలీద్ పాషా ఫిర్యాదులో పేర్కొన్నాడు . తను ఉపవాస దీక్షలో ఉన్నప్పటికీ మద్యం తాగి కారు నడుపుతున్నావని ఆరోపిస్తూ తనను కొట్టాడని పాషా ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేగాక పోలీస్ స్టేషన్లో తనను బలవంతంగా మద్యం తాగినట్టు లెటర్ రాయించుకున్నారని ఖలీద్ పాషా తెలిపాడు. ఎస్సై రితీష్ సంబంధిత పోలీస్ సిబ్బంది తమ తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం ఉపవాస దీక్షలో ఉన్న తనపై మద్యం తాగాడని ఆరోపించి తన మనోభావాలకు భంగం కలిగించేలా ప్రవర్తించారని ఆరోపించారు.

తన భర్త ఖలీద్ పాషా ను దూషించి, చిత్రహింసలకు గురిచేసిన ఎస్సై రితీష్ పై చర్యలు తీసుకోవాలని భార్య ఈనెల 25వ తేదీన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు స్పందించిన ఎస్పీ ,ఎస్సై రితీష్ పై విచారణ కొరకు ఇల్లందు డీఎస్పీని ఆదేశించారు. ఇల్లందు డిఎస్పి విచారణ చేపట్టారు. అంతేగాక ఖలిద్ పాషా మానవ హక్కుల కమిషనర్, డీఐజీకి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

# చిన్న వయస్సులో క్యాన్సర్ వ్యాధితో రాజశేఖర్ మృతి అత్యంత బాధాకరం.

**పెన్ పవర్:**చిన్న వయసులో క్యాన్సర్ వ్యాధి తో టీడీపీ కార్యకర్త రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తచెరువు మండలం మరవకుంటపల్లిలో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన రాజశేఖర్ (27)మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హుటా హుటిన శుక్రవారం ఆ గ్రామానికి విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. శోకసంద్రం లో ఉన్న మృతుని భార్య స్రవంతి ,తల్లి రమణమ్మ సోదరుడు ముత్యాలు ,ఆ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఓదార్చారు. మృతునికి 5 నెల చిన్నారి ఉండడంతో అక్కడున్న ప్రతి ఒక్కరికీ కంట తడి పెట్టించింది. ఇంత చిన్న వయస్సులో క్యాన్సర్ వ్యాధితో రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజశేఖర్ టీడీపీకి ఎనలేని సేవ చేశారని ,ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడు రాజశేఖర్ భార్య స్రవంతి కి



మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెంట టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు కొత్తచెరువు పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు ,మిర్జాపురం గోపాల్ రెడ్డి మరవకుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి ,సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,నాయుడు పాల్గొన్నారు.

# అకాల వర్షాలు జాగ్రత్త

**హైదరాబాద్, మార్చి 28,పెన్ పవర్:**
తెలంగాణ రాష్ట్రంలో దాదాపు వారం రోజుల పాటు అక్కడక్కడా అకాల వర్షాలు కురిశాయి. అయితే వారం రోజుల అనంతరం నేటి నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మళ్లీ నమోదు అవుతున్నాయి. రాబోయే రెండు రోజుల్లో తెలంగాణలో 15 జిల్లాలకు 41 నుంచి 44 డిగ్రీల వవరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని.. ఆయా జిల్లాలో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పొడి వాతావరణం కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే కొద్ది రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2 డిగ్రీల నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వివరించింది.ఆదిలాబాద్, కొత్తగూడెం, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, ఖమ్మం, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాలు, ములుగు, నాగర్‌కర్నూల్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వనపర్తి జిల్లాల్లో 41 డిగ్రీల నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మిగిలిన జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల సెల్సియస్ నుండి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.పలు జిల్లాలో భారీగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లాలో 41 డిగ్రీల సెల్సియస్, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 40.9 డిగ్రీల సెల్సియస్, నిజామాబాద్, వనపర్తి జిల్లాల్లో 40.9 డిౖంంంగీల సెల్సియస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 40.7 డిగ్రీల సెల్సియస్, కామారెడ్డి జిల్లాలో 40.6 డిగ్రీల సెల్సియస్, నిర్మల్ జిల్లాలో 40.5 డిగ్రీల సెల్సియస్, మంచిర్యాల జిల్లాలో 40.4 డిగ్రీల సెల్సియస్, నల్గొండ జిల్లాలో అత్యధికంగా 40.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ శాఖ వివరించింది.

## హై వే పై రైతుల అందోళన

**నల్గొండ: పెన్ పవర్:**తిప్పర్తి, మాడుగులపల్లి మండల కేంద్రాల్లో రైతులు రోడ్డుమీద ఆందోళన చేపట్టారు. ధాన్యం తెచ్చి రెండు వారాల అవుతున్నా ఇంతవరకు కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. నార్కెట్పల్లి, అద్దంకి హైవేపై రైతులు ఆందోళన చేపట్టడంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది.

## హనుమకొండలో చెడ్డీ గ్యాంగ్ హల్ చల్

**హనుమకొండ పెన్ పవర్:**హనుమకొండలో చెడ్డి గ్యాంగ్ హల్ చల్ చేస్తుంది. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని యూనివర్సిటీ ఫస్ట్ గేట్ ఎదురుగా ఉన్న ఒక ఇంట్లో దొంగతనం చేసింది చెడ్డి గ్యాంగ్. చెడ్డి గ్యాంగ్ కోసం పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. నగరంలోని లాడ్జిలు హోటల్ల లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. ఘటన స్థలానికి చేరుకున్న ఏసీపీ తో సహా హన్మకొండ సుబేదారి యూనివర్సిటీ సిఐ లు నగరం మొత్తం సీసీ కెమెరాల ఆధారంగా దొంగలు ఎటువైపు వెళ్ళారనేది ఆరాతీస్తున్నారు. మొత్తం మీద నగరంలోకి చెడ్డి గ్యాంగ్ రావడంతో పోలీసులు కంటిమీద కునుకు లేకుండా దొంగల కోసం గాలిస్తున్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం



**కోరుట్ల,పెన్ పవర్:** జిల్లాలో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసినట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న ప్రక్క సమాచారంతో శుక్రవారం సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 22,920 రూపాయలు, 06 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాద్:పెన్ పవర్:** ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను పట్టించుకోవడంలేదు. వరంగల్ అమ్మవారి సాక్షిగా రైతు డిక్లరేషన్ ను ప్రవేశపెట్టిన పార్టీ అధికారంలోకి రాగానే రైతులను నిండా ముంచుతూందని నిజామాబాద్ అర్బన్. ఎమ్మెల్యే బిజేపీ నేత దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మండిపడ్డారు. బిజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న దన్ పాల్ మాట్లాడుతూ రెండు లక్షల రైతు రుణ మాఫీ తో పాటు రైతు బందు వంటి పథకాలు ఎక్కడా అమలు కాలేవని అన్నారు. కాంగ్రెస్ రక్తంలోనే మోసం వుందనిఅందుకే రైతులను మోసం చేస్తున్నారని అన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట సత్యాగ్రహ దీక్ష చేపట్టిన బిజెపి...

- ఎన్నికల ముందు కోతలు.. ఎన్నికల తర్వాత ఎగవేతలు...
- మోసాల పునాదిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది...
- రుణమాఫీ పై ప్రభుత్వం శ్వేత పత్రంవిడుదలచేయాలి.ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలి...
- రుణమాఫీ 30 పైసలు ఇచ్చి, 70 పైసలు ఎగ్గొట్టారు...
- కుంటి సాకులతో కోతలు పెడుతున్నారు.. రైతులను గోసపెడుతున్నారు.
- రైతు భరోసా,వ్యవసాయ కూలీలకిస్తామన్న ఆత్మీయ భరోసా ఏమైంది..?
- రైతు బోనస్ ను బోగస్ ప్రక్రియగా మార్చారు...
- దీక్షలో బిజెపి నేతలు కొండపల్లి శ్రీధర్ రెడ్డి , గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు.




హైదరాబాద్ పెన్ పవర్:రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని , రైతు రుణమాఫీ , ఫసల్ బీమా యోజన అమలు , రైతు భరోసా , అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్లోని కలెక్టరేట్ వద్ద సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి దీక్షా కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు వాగ్దానాలు చేసిందన్నారు. ఎన్నికల ముందు కోతలు కోసిన రేవంత్ రెడ్డి , ఎన్నికల తర్వాత ఎగవేతల ను నమ్ముకొని , కుంటి సాకులతో రైతులకు ఇచ్చిన అన్ని హామీల్లో వాగ్దానాల్లో కోతలు పెడుతూ , రైతాంగాన్ని గోసపెడుతున్నారని మండిపడ్డారు. గత కెసిఆర్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసినట్టే నేడు అంతకంటే దారుణంగా కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే , నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది కూడా రుణమాఫీ చేయలేదన 70% మందికి ఎగ్గొట్టారని ఆరోపించారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో తెలియజేయాలని, ఈ విషయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక రైతు భరోసా విషయంలో కూడా రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు రూ. 15వేలు ఇస్తామని , నేడు అధికారంలోకి వచ్చాక 12 వేలు ఇస్తామని మాట మార్చిందన్నారు. రైతు భరోసా నేటికీ చాలామంది రైతులకు రైతు పెట్టుబడి సాయం అందలేదని , కాలయాపనతో రైతులను తీవ్ర ఇబ్బంది గురిచేస్తుందన్నారు. అలాగే రైతు కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని నేటికీ ఎంతమంది రైతు కూలీలకు సహాయం అందించారని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. 14 పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో మేల్కొని, నేడు కేవలం ఒక సన్న వడ్లకే బోనస్ ఇస్తామని , ఆ అంశాన్ని పూర్తిగా బోగస్ ప్రక్రియగా మార్చిందన్నారు. రైతులకు తక్షణం బోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎండలు మండిపోతుండడంతో, పంటలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరిగ్గా నీటిని విడుదల చేయలేని పరిస్థితులు ఏర్పడడంతో రైతుల పంటలు ఎండిపోయి, నష్టపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. అకాల వర్షాలు , వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడటం లేదా...? రైతులను ఆదుకునే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా ఈ విషయంలో కేంద్రం ఇచ్చే సాయం రైతులకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన లేదు, పంటల బీమా లేదు, రైతు బీమా అందడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం క్వింటాలు ధాన్యానికి రూ.2320 కనీస మద్దతు ధర నిర్ణయించి రైతులకు అండగా నిలుస్తుంది, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉందన్నారు . క్వింటాలుకు కనీస, మద్దతు ధరతో పాటు హమాలీ చార్జెస్, ట్రాన్స్పోర్ట్ చార్జిలు, ఐకెపి సెంటర్లు, రైతు సంఘాలు , మార్కెట్ యార్డులకు కమిషన్, గోడౌన్ చార్జీలు, ప్రభుత్వ అధికారులకు చార్జీలు, వడ్ల బస్తాలకు, గన్ని బ్యాగులకు, సూతిల్ దారానికి అయ్యే ప్రతి పైసా కేంద్రమే భరిస్తుందన్నారు. పంటను సక్రమంగా కొనుగోలు చేయాల్సిన అయినా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల సమయంలో అనేక ఆంక్షలు, కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతూ , నష్టపెడుతుందన్నారు. రైతుల సమస్యల ను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పెద్ద తేడా ఏమీ లేదని, దొందు దొందేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు వాగ్దానాలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆ సమస్యలు పరిష్కారమయ్యే వరకు రైతుల పక్షాన బిజెపి నిరంతర పోరాటం కొనసాగిస్తుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, యాదగిరి , కర్ర సంజీవ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్, రాష్ట్ర నాయకులు బాస సత్యనారాయణ, గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నెబోయిన ఓదెలు, బోయినపల్లి ప్రవీణ్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట రెడ్డి , బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట రెడ్డి ,ఎర్రబెల్లి సంపత్ రావు , బొంతల కళ్యాణ్ చంద్ర , బింగి కరుణాకర్, అలు వేలి సమ్మిరెడ్డి, చొప్పరి జయశ్రీ, మడుగురి సమ్మి రెడ్డి, దుర్శెట్టి సంపత్ , కటకం లోకేష్ , ఏన్నం ప్రకాష్, బల్బీర్ సింగ్, పుప్పాల రఘు, నాంపల్లి శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్ , ఉప్పరపల్లి శ్రీనివాస్ తాజా మాజీ కార్పొరేటర్లు , మాజీ ప్రజా ప్రతినిధులు , మోర్చల బాధ్యులు, మండల అధ్యక్షులు , కార్యకర్తలు, నాయకుల తో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఓడి నెగ్గిన రాజగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** కంగ్రాట్స్ మినిస్టర్ గారు అంటూ అసెంబ్లీలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు చెప్పారు కేటీఆర్. ఇంకా ఫైనల్ కాలేదు అంటూ ముసిముసి నవ్వులు నవ్వారు కోమటిరెడ్డి. తెలంగాణ కేబినెట్ విస్తరణ అనే టాక్ మొదలైనప్పటి నుంచీ వినిపిస్తు?న్న పేరు ఆయనదే. శాఖ కూడా డిసైడ్ చేసేశారు. తనకు హోంమంత్రి పదవి అంటే ఇష్టమని స్వయంగా రాజగోపాలే లీకులు ఇచ్చారు. ప్రస్తుతం ఆ శాఖ సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర ఉంది. ముఖ్యమంత్రి తర్వాత నెంబర్ 2 పొజిషన్ హోంమంత్రే. అందుకే, ఫైర్‌బ్రాండ్ లీడర్.. ఆ పవర్‌ఫుల్ పోస్టును కోరుకుంటున్నట్టున్నారు.కేబినెట్‌లోకి వివేక్ వెంకటస్వామి, సుదర్శన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, అద్దంకి దయాకర్, ప్రేమ్‌సాగర్‌రావు, విజయశాంతి, అమీర్ అలీఖాన్ ఇలా పలువురి పేర్లు టాప్‌లో ఉన్నాయి. లేటెస్ట్‌గా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఢిల్లీ వెళ్లి తనకు మంత్రిపదవి కావాలని అడుగుతున్నారు.కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. 2009లో భువనగిరి ఎంపీగా, రెండుసార్లు మునుగోడు ఎమ్మెల్యేగా గెలిచిన బలమైన నాయకుడు. మధ్యలో 2022లో మునుగోడు ఉప ఎన్నికతో ఆయన పేరు తెలంగాణ నుంచి ఢిల్లీ వరకూ దద్దరిల్లింది. బీజేపీ గుర్తుపై పోటీ చేసి సిట్టింగ్ సీటులో ఓడిపోయారు. తప్పు సరి చేసుకుని.. మళ్లీ కాంగ్రెస్ కండువా కప్పుకుని జయకేతనం ఎగరవేశాడు. ఆయన్ను తిరిగి పార్టీలోకి తీసుకొచ్చేందుకు హస్తం హైకమాండ్ గట్టి ప్రయత్నమే చేసింది. సునీల్ కనుగోలు సర్వేలో మునుగోడులో రాజగోపాల్‌రెడ్డినే మొనగాడని తేలడంతో.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రిపదవి ఇస్తామనే హామీతో ఆయన్ను పార్టీలో చేర్చుకుని మునుగోడు టికెట్ ఇచ్చింది. గెలిచి చూపించి.. ఇప్పుడు కేబినెట్ రేసులో ముందున్నారు రాజగోపాల్.కోమటిరెడ్డి బ్రదర్స్. ఇది పేరు కాదు ఓ బ్రాండ్. నల్గొండ కాంగ్రెస్ ఖిల్లా. కోమటిరెడ్డి కుటుంబం అడ్డా. జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. అంతా హేమాహేమీలే. అందుకే, కుటుంబానికి ఒకే పదవి అనే నిర్ణయాన్ని పక్కనపెట్టి మరీ.. ఇప్పటికే వెంకట్‌రెడ్డి మంత్రిగా ఉన్నా కూడా.. ఆయన తమ్ముడు రాజగోపాల్‌రెడ్డికీ కేబినెట్ కిరీటం కట్టబెట్టేందుకు హైకమాండ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు.రాజగోపాల్‌రెడ్డికి చెందిన సుశీన్రా్ఖ అండ్ మైనింగ్. దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ పనులు చేస్తుంది ఈ కంపెనీ. వందల కోట్ల ఆస్తులు. ఇండియాలోనే అత్యంత ధనవంతుడైన రాజకీయ నేతల్లో ఒకరు. ఎలక్షన్ అఫిడవిట్‌లోనే సుమారు 500 కోట్ల ఆస్తులు చూపించారు.

ంపాదనే కాదు.. చారిటీలోనూ ముందుంటారు. చేతికి ఎముకే లేదన్నట్టు సాయం చేస్తుంటారు. మునుగోడు ప్రజలకు ఏ కష్టం ఉన్నా నేనున్నానంటూ ఆదుకుంటారు. పెళ్లైనా, చావైనా.. ఆర్థిక సాయం చేస్తుంటారు. పనులే కాదు.. మాటలు సైతం వాడివేడిగా ఉంటాయి. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ ఫైర్‌బ్రాండ్ లీడర్సే. కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులే. అలాంటి బ్రదర్స్ ఒకేసారి.. ఒకే కేబినెట్‌లో ఉండబోతున్నారనే న్యూస్.. పొలిటికల్‌గా ఇంట్రెస్టింగ్. ఇప్పటికే కల్వకుంట్ల కుటుంబం సంగతి చూస్తానంటూ సవాళ్లు చేస్తున్న రాజగోపాల్‌రెడ్డికి.. అనుకున్నట్టుగానే హోంమంత్రి పదవి ఇస్తే..? కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు కష్టకాలమేనా..? వారి ఖేల్ ఖతమేనా..?

# ఇమ్మిగ్రేషన్ బిల్లుకు ఆమోదం

**హైదరాబాద్ పెన్ పవర్:**
ర్యాటకులుగా, విద్య, ఆరోగ్యం, సంరక్షణ, వ్యాపారం కోసం భారత్‌కు రావాలనుకునే వారిని తమ ప్రభుత్వం ఆహ్వానించడానికి సిద్ధంగా ఉందని హోం మంత్రి అమిత్ షా అన్నారు. అయితే, భారత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన వారి పట్ల మాత్రం కఠినంగా వ్యవహరిస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఇమ్మిగ్రేషన్, ఫారనర్స్ బిల్లు 2025పై గురువారం లోక్‌సభలో జరిగిన చర్చలో అమిత్ షా పాల్గొని, మాట్లాడారు. ఇండియాలోకి దురుద్దేశంతో వచ్చే వారిని మోదీ ప్రభుత్వం ఆహ్వానించబోదని తేల్చి చెప్పారు. అందరినీ తెచ్చి పెట్టుకోవడానికి ఇండియా ఏమీ ధర్మసత్రం కాదని తెలిపారు. జాతీయ భద్రతకు ముప్పు కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆహ్వానించబోమని, దేశాభివృద్ధికి తోడ్పడటానికి ఎవరైనా వస్తే వారిని ఎప్పుడూ స్వాగతిస్తామని స్పష్టం చేశారు.ఇమ్మిగ్రేషన్, ఫారనర్స్ బిల్లు 2025 దేశ భద్రతను బలోపేతం చేయడమే కాకుండా ఆర్థిక వ్యవస్థను, వ్యాపార అవకాశాలను పెంపొందిస్తుందని ఆయన తెలిపారు. ఆరోగ్యం, విద్యా రంగాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు చట్టంగా మారిన తర్వాత ఇండియాను సందర్శించే ప్రతీ విదేశీయుడి గురించిన తాజా సమాచారం అందుబాటులో ఉంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు.బంగ్లాదేశీయులు, మయన్మార్ నుంచి రోహ్యింగాలు.. భారత దేశంలోకి అక్రమంగా చొరబడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత లాభం కోసం దేశంలో ఆశ్రయం పొందుతున్న వారి సంఖ్య పెరుగుతోందని అన్నారు. దీని వల్ల దేశం సురక్షితంగా లేకుండా పోతుందని, చొరబాటుదారులు దేశంలో అశాంతిని సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేయడమే కాకుండా 2047 నాటికి ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందన్నారు.పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై కఠినమైన చర్యలు తీసుకోవడం లేదని అమిత్ షా ఆరోపించారు. బెంగాల్ ప్రభుత్వం తగినంత భూమి ఇవ్వకపోవడం వల్లే ఇండో-బంగ్లా సరిహద్దులో 450 కిలోమీటర్ల మేర ఫెన్సింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కంచె వేసే ప్రక్రియ మొదలైనప్పుడల్లా అధికార టీఎంసీ పార్టీ కార్యకర్తలు గూండాయిజానికి దిగుతున్నారని, మతపరమైన నినాదాలు చేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బెంగాల్ ప్రభుత్వం చొరబాటుదారుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల 450 కిలోమీటర్ల మేర కంచె పనులు పూర్తి కాలేదని అమిత్ షా తెలిపారు. వచ్చే ఏడాది బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో కంచె వేస్తామని చెప్పారు.ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారనర్స్ బిల్లు 2025 ప్రకారం ఇండియాలోకి ప్రవేశించడానికి లేదా బయటకు వెళ్లడానికి నకిలీ పాస్‌పోర్ట్, వీసాను ఉపయోగిస్తున్నట్లు తేలితే ఏడేళ్ల జైలు శిక్ష మరియు రూ.10 లక్షల జరిమానా విధిస్తారు. ప్రతిపాదిత చట్టం ప్రకారం హోటల్స్, విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యా సంస్థలు, ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు విదేశీయుల గురించిన సమాచారాన్ని తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంటుంది.

# ఏప్రిల్ ఫస్ట్ నుంచి బ్యాంకులలో కొత్త నిబంధనలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
మీకు ఏదైనా బ్యాంకులో ఖాతా ఉంటే ఈ విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఏప్రిల్ 1, 2025 నుండి దేశవ్యాప్తంగా అనేక బ్యాంకు సంబంధిత నియమాలు మారబోతున్నాయి. ఇవి మీ పొదుపు ఖాతా, క్రెడిట్ కార్డ్, ఏటీఎం లావాదేవీలను కూడా ప్రభావితం చేస్తాయి. మీరు ఏటీఎం నుండి డబ్బు విత్‌డ్రా చేయాలని ఆలోచిస్తుంటే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం.. బ్యాంకులు ఏటీఎం నుండి ఉచిత విత్‌డ్రా పరిమితిని కూడా తగ్గించాయి. ఇప్పుడు కస్టమర్ ఇతర బ్యాంకుల ఏటీఎం నుండి నెలలో మూడు సార్లు మాత్రమే ఉచితంగా డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతి ఉంటుంది. దీని తర్వాత మీరు ప్రతి లావాదేవీకి 20 నుండి 25 రూపాయల రుసుము చెల్లించాలి. అంటే మీరు ఒక నెలలో మూడు సార్ల కంటే ఎక్కువ సార్లు వేరే బ్యాంకు ఏటీఎం నుండి డబ్బు తీసుకుంటే ప్రతిసారీ మీరు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.ప్రస్తుతం మీరు నగదు ఉపసంహరించుకోవడానికి రూ. 17 ఛార్జ్ చెల్లించాలి. ఇప్పుడు రూ. 19 కి పెరుగుతుంది. ఇది కాకుండా, మినీ స్టేట్‌మెంట్, బ్యాలెన్స్ చెక్ వంటి ఆర్థికేతర లావాదేవీలకు, ప్రస్తుతం రూ. 6 ఛార్జ్ విధించబడుతుంది. ఇది ప్రతి లావాదేవీకి రూ. 7 కి పెరుగుతుంది.డిజిటల్ బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడానికి, బ్యాంకులు వినియోగదారుల కోసం నిరంతరం అనేక ఫీచర్లను జోడిస్తున్నాయి. ఇప్పుడు కస్టమర్లు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా గతంలో కంటే మెరుగైన సేవలను పొందగలుగుతారు. దీని కోసం బ్యాంకులు కృత్రిమ మేధస్సుతో నడిచే చాట్‌బాట్‌లను కూడా ప్రవేశపెడుతున్నాయి. ఇది వినియోగదారులకు సహాయపడుతుంది. దీనితో పాటు, డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా ఉంచడానికి రెండు-కారకాల ప్రామాణీకరణ, బయోమెట్రిక్ ధృవీకరణ వంటి భద్రతా ఫీచర్లను కూడా ప్రవేశపెట్టారు.ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, మరికొన్ని బ్యాంకులు కనీస బ్యాలెన్స్‌కు సంబంధించిన అనేక నియమాలను మార్చాయి. ఇప్పుడు ఈ బ్యాలెన్స్ మీ ఖాతా పట్టణ, సెమీ అర్బన్ లేదా గ్రామీణ ప్రాంతంలో ఉందా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. నిర్దేశించిన మొత్తం కంటే తక్కువ బ్యాలెన్స్ కలిగి ఉన్నందుకు మీరు జరిమానా కూడా చెల్లించాల్సి రావచ్చు.




## ఏసీబీకి దొరికిన ఆరోగ్య శాఖ అధికారి

**ఆదిలాబాద్ పెన్ పవర్:**



కొద్ది రోజుల క్రితం గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఓ మహిళకు అబార్షన్ చేసి ఆమె మృతికి కారకుడైన ఆర్ఎంపీ వైద్యుడి కేసులో సదరు వైద్యునికి మందులు అందించిన మెడికల్ షాప్ యజమానిని కేసు నుంచి తప్పించేందుకు లంచం డిమాండ్ చేసిన ఆరోగ్య శాఖ అధికారి రవి శంకర్ ఏసిబి అధికారులకు అడ్డంగా దొరికి పోయారు. సదరు అధికారి బాధితుడిని కేసు నుంచి తప్పించేందుకు లక్ష రూపాయలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసిబి అధికారులు ఆశ్రయించాడు. శుక్రవారం బాధితుడు లంచం సొమ్ములో కొంతభాగం 30 వేల రూపాయలు ఇస్తుండగా ఏసిబి డిఎస్పీ విజయ్ కుమార్, సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి చేసి నిందుతుడిని రెడ్ హ్యాండ్ గా పట్టుకొని లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.
నిందితుడి పై కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.

## హోటళ్లు, స్వీట్ షాపుల్లో అధికారుల తనిఖీలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఆదిలాబాద్ లోని హోటల్స్, స్వీట్ షాపుల్లో అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక మామ్స్ కిచెన్లో తనిఖీ చేయగా షాక్ కు గురయ్యారు. కుళ్లిపోయిన మాంసంతో పాటు.. ఫ్రీజర్లలో పురుగులను గుర్తించారు. పారిశుధ్యం పాటించడం లేదని ఆగ్రహించారు. అదేవిధంగా వెంకటేశ్వర స్వీట్ హోం లో తనిఖీ చేసినప్పుడు పాత స్వీట్లను గుర్తించామని సానిటరీ ఇన్స్ పెక్టర్ నరేందర్ తెలిపారు.

## మావోయిస్టుల మందుపాతను నిర్వీర్యం చేసిన పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**



పోలీసులను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన భారీ మందు పాతరను భద్రతా బలగాలను నిర్వీర్యం చేసాయి. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్పాల్ పలనార్ మార్గమధ్యంలో 45 కిలోల ఐఈడీని పోలీసులు గుర్తించి నిర్వీర్యం చేసారు.

## కేజ్రీవాల్ పై మరో కేసు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇప్పటికే లిక్కర్ స్కామ్ కేసులో జైలుకు వెళ్లి వచ్చి, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన అరవింద్ కేజ్రీవాల్‌కు మరో షాక్ తగిలింది. పబ్లిక్ ప్రాపర్టీ యాక్ట్‌ను ఉల్లంఘించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు మరికొంతమందిపై ఢిల్లీ పోలీసులుఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రౌస్ అవెన్యూ కోర్టులో కంప్లైయన్స్ నివేదికను దాఖలు చేసి, ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఈ కేసుపై ఏప్రిల్ 18న రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది.కేజ్రీవాల్‌తో పాటు ఇతరులపై అధికారిక ఫిర్యాదు తర్వాత దర్యాప్తు ప్రారంభించినట్లు రాష్ట్ర పోలీసులు రౌస్ అవెన్యూ కోర్టుకు ఇచ్చిన రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఢిల్లీ అంతటా పెద్ద హోర్డింగ్‌లను ఏర్పాటు చేయడానికి ప్రజా నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మార్చి 11న ఢిల్లీ కోర్టు పోలీసులను ఆదేశించింది.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే సంజయ్ కు లేదు..

- షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి
- ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీ ని ఏర్పాటు చేశాం
- 180 కోట్ల బ్యాంకు బకాయిలు చెల్లింపు
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్

**హైదరాబాద్ పెన్ పవర్:**
:దయ్యాలు వేదాలు వల్లించినట్లు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ షుగర్ ఫ్యాక్టరీ కోసం అసెంబ్లీలో ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ విమర్శించారు.
కోరుట్ల నియోజకవర్గంలో గల ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని గంగాధర్ అన్నారు.. కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు సంజయ్ గురువారం షుగర్ ఫ్యాక్టరీ గురించి అసెంబ్లీలో ప్రస్తావించడం విడురంగా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.

అట్టి కమిటీ షుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు.. కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఇప్పటివరకు 180 కోట్ల బ్యాంకు బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణను కమిటీ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ పున ప్రారంభం చేపట్టబోతున్నామని తెలిపారు.కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ దయ్యాలు వేదాలు వల్లించినట్లు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ విషయమై అసెంబ్లీలో ప్రస్తావించడం విడ్డూరంగా ఉందన్నారు.. గత ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ కోసం చేసిన అప్పు బకాయిలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికే దక్కుతుందన్నారు.. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 100 రోజుల్లోగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పున ప్రారంభింప జేస్తానని లేకుంటే ఆ గేటు కే ఉరి వేసుకుంటానని మాట ఇచ్చి తప్పడం జరిగిందన్నారు. కేవలం కల్వకుంట్ల కుటుంబం రాజకీయ లబ్ధి కోసమే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ప్రస్తావన తీసుకొస్తున్నారే తప్ప వారు చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా రైతులను ప్రజలను పక్కదో పట్టించడం మానుకోవాలన్నారు.. అంతేకానీ లేనిపోని అపోహలను ప్రజల్లో రైతుల్లో సృష్టించి సమస్యను పక్కదోవ పట్టించకుండా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని తిరుమల గంగాధర్ హితవు పలికారు..

# ఇద్దర్ని పెళ్లి చేసుకున్న లవర్

## ఒకే మండపంలో ఇద్దర్నీ పెళ్లి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ రోజుల్లో ఒక్క భార్యతోనే కుటుంబాన్ని నిర్వహించడం కష్టం. సినిమాల్లో హీరోయిన్ ను తీక్షణంగా చూసినా ఆ భార్య అసలు ఒప్పుకోదు. అలాంటిది ఒకే ఇంట్లో ఇద్దరు భార్యలతో జీవించడం అంటే మామూలు విషయం కాదు. కానీ ఇద్దర్ని ప్రేమించిన ఓ యువకుడు ఈ రిస్క్ తీసుకోవాలని డిసైడయ్యాడు. అనుకున్న విధంగా అన్ని కుటుంబాలను ఒప్పించి ఒకే మండపంలో ఇద్దర్నీ పెళ్లి చేసేసుకున్నాడు.కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ యువకుడు ఒకే మండపంలో ఒకేసారి ఇద్దరు యువతులను పెళ్లి చేసుకున్నాడు. సిడాం సూర్యదేవ్ అనే వ్యక్తి లాల్దేవి, జలకర్ దేవి అనే ఇద్దరిని ప్రేమించాడు. ప్రేమించిన ఆ ఇద్దరు యువతులకు విషయం చెప్పి, వారి సమ్మతితో ఇద్దర్ని పెండ్లి చేసుకున్నాడు. వారితో పాటు ముగ్గురు కుటుంబ సభ్యులు సైతం సమ్మతివ్వడంతో ఆ పెండ్లికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు.అదే సమయంలో ఇద్దరికీ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటానని, బాండ్ పేపర్ రాసి ఇవ్వడంతో ఆ ముగ్గురు వివాహ బంధంతో ఏకమయ్యారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని లింగాపూర్ మండలం గుమ్నూర్ లో ఈ వివాహ వేడుక జరిగింది. ఈ పెండ్లికి మూడు గ్రామాల ప్రజలతో పాటు, వరుడు, ఇద్దరు వధువుల తరుపు పెద్దలు హాజరయ్యారు. ఆదివాసి సంప్రదాయాలతో డోలు వాయిద్యాల నడుమ ఘనంగా వీరి పెళ్లి జరిగింది. కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పెళ్లికి హాజరై ఈ కొత్త జంటలనూ ఆశీర్వదించారు. మామూలుగా అయితే ఇలా ఇద్దర్ని పెళ్లి చేసుకోవడం నేరం. చట్ట విరుద్ధం కూడా. అయితే గిరిజనులు పెళ్లిళ్లను తమ సంప్రదాయాలు, కట్టుబాట్ల ప్రకారమే నిర్వహించుకుంటారు. ఏమైనా సమస్యలు వచ్చినా పెద్ద మనుషుల ద్వారా పంచాయతీ చేసుకుని పరిష్కారాలు చేసుకుంటారు. అందుకే గిరిజనులు కుటుంబాల్లో అప్పుడప్పుడు బహు భార్యత్వం కనిపిస్తూ ఉంటుంది. కొన్ని కొన్ని చోట్ల.. గిరిజనుల్లో ఓ మహిళ ఒకరి కంటే ఎక్కువ మందిని పెళ్లి చేసుకునే సందర్భాలు కూడా ఉంటాయి. ఆదిలాబాద్ లోని గిరిజన ప్రాంతాల్లో ఇలా ఒకరికి ఇద్దరు భార్యలు ఉండటం అనేది సహజమన్న అభిప్రాయం ఉంది..అయితే ఇది అన్ని గిరిజన తెగలకూ ఒకేలా ఉండదు. కొన్ని గిరిజన తెగలు బహుభార్యత్వాన్ని ఆచరిస్తుండగా, మరికొన్ని ఏకభార్యత్వాన్ని పాటిస్తూంటాయి. కొన్ని గిరిజన సమాజాల్లో, బహుభార్యత్వం సాంప్రదాయంగా ఉంది. రిజన తెగల్లోని ఆచారాలు, సంప్రదాయాలన్ని దాదాపుగా సంప్రదాయ చట్టాల పర్యవేక్షణలో ఉంటాయి. అవే గిరిజనులకు గుర్తింపు. ఈ ప్రత్యేకత మూలంగానే కుల, మత వర్గాల నుంచి గిరిజనులు వేరుగా ఉంటారని అనుకోవచ్చు. అయితే రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కుకు ఎలాంటి భంగం వాటిల్లకూడదు. ముఖ్యంగా మహిళల అంశంలో అది కచ్చితంగా అనుసరించాల్సి ఉంది. కానీ వారు తమకు అన్యాయం జరిగిందని పోలీస్ స్టేషన్లకు వస్తేనే కేసులు నమోదు చేస్తారు.

# 6వేల 729 అధికారులపై తెలంగాణ సర్కారు వేటు

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఒకరు ఇద్దరు కాదు. పదులు వందలు కూడా కాదు. వేలు.. ఏకంగా 6వేల 729 అధికారులపై తెలంగాణ సర్కారు వేటు వేసింది. ఈ లిస్ట్‌లో మెట్రో రైల్ ఎంపీ ఎన్వీఎస్ రెడ్డి, యాదగిరిగుట్ట ఆలయ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావు, కన్సల్టెంట్ ఇంజినీరు ఃఒఔ రెడ్డి తదితర బడా ఆఫీసర్లు ఉన్నారు. వీరితో పాటు 10 మంది ట్రాన్స్‌కో, జెన్‌కో డైరెక్టర్లునూ రిమూవ్ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి నెలాఖరుకల్లా అందరినీ తొలగించాలని ఆదేశించారు. అయితే.. వేటు పడిన వారంతా కాంట్రాక్ట్ ఉద్యోగులే కావడం ఆసక్తికరం.రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ప్రభుత్వం పాలనా పరంగా తీసుకున్న అతిపెద్ద సంచలన నిర్ణయం ఇదేనని చెప్పాలి. రిటైర్మెంట్ అయ్యాక కూడా కాంట్రాక్టు పద్ధతిలో కొనసాగుతున్న వారందరికీ చెక్ పెట్టాలని సర్కారు డిసైడయ్యింది. అలా పదవీ విరమణ తర్వాత కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగం చేస్తున్న 6,729 మందిని ఐడెంటిఫై చేసింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఒక్కసారిగా ఆ వేలాది మంది కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌పై వేటు వేసింది ప్రభుత్వం. ఖాళీ అయిన ఆ స్థానాల్లో వెంటనే సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులను నియమించాలని ఆదేశించింది రేవంత్ సర్కార్.మునిసిపల్ శాఖలో 177 మంది అధికారులు కాంట్రాక్ట్ పద్దతిలో కొనసాగుతున్నారు. వీరంతా ఇక ఇంటికే. జీహెచ్ఎంసి, హెచ్ఎండీయే, హైదరాబాద్ వాటర్‌వర్క్స్, మెట్రోరైల్, రెరా, మెప్మా, కుడా, వైటీడీయే ఇలా పలు శాఖల్లో పనిచేస్తున్న రిటైర్డ్ ఐఏఎస్లు, ఆర్డీవోలు, డీఎఫ్వోలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు ఉన్నారు. ఆ లెక్క 6వేల 729 గా తేలింది. సర్వీస్‌లో ఉన్నవారిని తీసుకోకుండా.. ఇలా రిటైర్ అయిన వారిని భారీ వేతనాలు చెల్లించి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా నియమించడం ఏంటని సీఎం రేవంత్ రెడ్డి మొదటినుంచీ తప్పుపడుతూనే ఉన్నారు. ఇన్నాళ్లకు ఆయా ఆఫీసర్లపై వేటు పడింది.మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని తొలగించడం మొత్తం జాబితాలోకే సంచలన నిర్ణయం. మెట్రో ప్రాజెక్టు మొదలైనప్పటి నుంచీ.. 2007 నుంచీ ఆయన ఎండీగా కొనసాగుతున్నారు. వైఎస్సార్ హయాంలోనే నియమితులయ్యారు. ప్రభుత్వాలు మారినా.. దాదాపు 18 ఏళ్లుగా మెట్రో బాస్‌గా చెలామణి అయ్యారు. ఏ అధికారి కూడా ఇంత సుదీర్ఘ కాలం ఎండీగా ఉండటం సమంజసం కాదని.. అందులోనూ కాంట్రాక్ట్ బేస్డ్ మీద పని చేయడం మంచిది కాదని.. ప్రభుత్వం భావించినట్టుంది. ప్రస్తుతం మెట్రోను హైదరాబాద్ నలువైపులా విస్తరించే ప్రాజెక్ట్ చేపట్టింది సర్కారు. అందుకే, సర్వీస్‌లో ఉన్న అధికారినే

మెట్రో ఎండీగా నియమించబోతోంది. ఇక ఎన్వీఎస్ రెడ్డికి మెట్రోతో ఉన్న అనుబంధం ముగిసిపోయినట్టే.అటు, యాదగిరిగుట్ట ఆలయ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావును సైతం తొలగించారు. కేసీఆర్‌కు కిషన్‌రావు అత్యంత సన్నిహితుడనే పేరుంది. యాదగురిగుట్ట పునర్నిర్మాణం ఆయన ఆధ్వర్యంలోనే జరిగింది. ప్రభుత్వం మారాక కూడా ఏడాదికి పైగా కిషన్‌రావును కొనసాగించారు. కాంట్రాక్ట్ అధికారులు వద్దు అనే పాలసీలో భాగంగా ఆయనపైనా వేటు పడింది. ఇలా.. అనేక కీలక విభాగాల్లో.. లక్షల వేతనాలతో కాంట్రాక్ట్ పద్దతిలో నియామకాలు జరపడం ఖజానాకు పెను భారంగా మారింది. రెగ్యులర్ ఎంప్లాయిస్ ఉండగా.. ఈ అదనపు ఆఫీసర్లు ఎందుకంటూ పాలనలో ప్రక్షాళన మొదలుపెట్టారు సీఎం రేవంత్‌రెడ్డి. మొదటి వేటులోనే ఏకంగా 6,729 మందిని తీసేయడం మాత్రం బిగ్ బ్రేకింగే.